COMMISSIONER OF COLLEGIATE EDUCATION
GOVERNMENT OF ANDHRA PRADESH
GOVERNMENT DEGREE COLLEGE – RAJAMPETA

ANNAMAYYA DT.



# NEWS LETTER

GOVERNMENT DEGREE COLLEGE

RAJAMPETA

OCTOBER
2025

NEWS LETTER **TELUGU** FOR THE MONTH OF OCTOBER-2025

"NEWS PAPERS ARE THE WORLD'S MIRRORS"



**డా.బి.పురుషోత్తమ్,**M.Sc., B.Ed., Ph.D.

**ప్రిన్సిపాల్**




**కళాశాల అధ్యాపక సిబ్బంది**

# విషయ సూచిక

## సంపాదక వర్గం

డా.బి.పురుషోత్తం,
ప్రిన్సిపాల్,
ప్రధాన సంపాదకులు.

యమ్.జయచంద్ర బాబు,
IQAC కోఆర్డినేటర్, గణితం ఉపన్యాసకులు.

శ్రీ చాన్ బాష,
**ఆంగ్లోపన్యాసకులు,**
**ఆంగ్ల సంచిక సంపాదకులు.**

శ్రీ బి.నాగరాజ,
**అధ్యాపకులు, తెలుగు విభాగం.**
తెలుగు సంచిక సంపాదకులు.

శ్రీ నరేష్ బెహేరా,
**అధ్యాపకులు, కంప్యూటర్ విభాగం,**
**శిరీష 1st BCom(C.A.)**
**విద్యార్థి కన్వీనర్**

| నెల | సంవత్సరం |
|---|---|
| **అక్టోబర్** | **2025** |


| Contents | Page No: |
|---|---|
| **1.సిబ్బంది విజయాలు (అవార్డులు మరియు విజయాలు)** | |
| **2.విద్యార్థుల విజయాలు (అవార్డులు మరియు విజయాలు)** | |
| **3.ప్రజా సంబంధ విశేషాలు (తరగతి యేతర)** | 05 |
| **4.విషయ విభాగ వార్తలు** | 07 |
| **5.క్రీడలు మరియు NCC సంబంధ కార్యకలాపాలు** | 09 |
| **6. పత్రికా ప్రచురణ వార్తలు** | |
| **7.సాహిత్య విభాగం** | 11 |

## అక్టోబర్ నెలలో జరిగే అన్ని ఈవెంట్‌ల గురించి ప్రిన్సిపాల్ సంక్షిప్త అవలోకనం



డా.బి.పురుషోత్తమ్

M.Sc., B.Ed., Ph.D.

ప్రిన్సిపాల్

**ప్రిన్సిపాల్ డెస్క్ నుండి (అన్ని ఈవెంట్ ల సంక్షిప్త అవలోకనం) :**

**2025 అక్టోబర్** నెలలో మా కళాశాల పాఠ్యాంశాలలో ప్రగతిశీలత, పాఠ్యేతర అంశాల పట్ల విస్తృతమైన కృషికి, కళాశాల అభివృద్ధికి నేను మా సిబ్బంది ప్రతినెలా సానుకూలంగా ఆలోచిస్తామని ఆశిస్తున్నాను. సిబ్బంది మరియు విద్యార్థులు సాధించిన విజయాలు ఈ న్యూస్ లెటర్ ఎడిషన్ లో చేర్చబడ్డాయి

### అక్టోబర్ -11









**అంతర్జాతీయ బాలికా దినోత్సవం**


# ప్రజాసంబంధ విశేషాలు మరియు తరగతి యేతర విశేషాలు


## 06-10 -2025 GST పై విద్యార్థులకు పలు పోటీల నిర్వహణ






కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన GST (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించే విషయంలో భాగంగా వారికి ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం కామర్స్ విభాగం అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు, బి.నాగరాజ గారు, వి.మాలతి గారు, వి.శివలక్ష్మి గారు తదితరులు పాల్గొన్నారు.

## 16-10-2025 పన్ను విధానంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి













కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన GST (గూడ్స్ అండ్ సర్వీస్ టాక్స్) అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించే విషయంలో భాగంగా స్థానిక చారిటడ్ అకౌంటెంట్స్ సి.ఈశ్వరయ్య గారు, కె.సూర్య తేజ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు వివిధ పన్నుల గురించి వివరించారు. తదనంతరం వారి చేతుల మీదుగా పలు పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. కార్యక్రమం అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.పురుషోత్తం గారు వారిని దుశ్శాలువా కప్పి సంమానిచారు. ఈ కార్యక్రమం కామర్స్ విభాగం అధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిబ్బంది వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య గారు, బి.నాగరాజ గారు, వి.మాలతి గారు, ఓ. గీత, వి.శివలక్ష్మి గారు, యస్. సుబ్బనరసింహ గారు తదితరులు పాల్గొన్నారు.

# విషయ విభాగ వార్తలు

## 09-10-2025 ఇంగ్లీష్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం







యోగివేమన విశ్వవిద్యాలయంలో ఇంగ్లీష్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఆంగ్ల విభాగం సిబ్బంది యస్.చాన్ బాష గారు మరియు కె.వెంకట రమణ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఈ ఏడు ఆంగ్ల సిలబస్ తయారీలో లో అనుసరించాల్సిన విషయాల గురించి చర్చించారు.

# 10-10-2025 విద్యార్థులకు ఆహారంగా గుడ్డు అవసరం







అక్టోబర్ 10వ తేదీ న కళాశాలలో జువాలజీ విభాగం అధ్వర్యంలో అంతర్జాతీయ గుడ్డు దినోత్సవమును నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం అక్టోబర్ రెండవ శుక్రవారం ఈ దినోత్సవమును నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రిన్సిపాల్ డా.పురుషోత్తమ్ గారు విద్యార్థులకు గుడ్డు తినడం వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. గుడ్డు తినడం వలన కాల్షియం, మెగ్నీషియం ధాతువులు శరీరానికి పుష్కలంగా అందుతాయని కావున ప్రతి ఒక్కరూ తప్పని సరిగా గుడ్డు తినాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గుడ్డుతో చేసిన వంటకాలపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేసినారు.












## క్రీడలు మరియు యస్.సి.సి., యస్.యస్.యస్. కార్యకలాపాలు

### 02-11-2025 "గాంధీ జయంతి" కార్యక్రమం నిర్వహణ




గాంధీ జయంతి సందర్భంగా కళాశాలలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం యన్.సి.సి. అధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా యన్.సి.సి. ఆఫీసర్ నరేష్ బెహెర గారు గాంధీ మహాత్ముని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యన్.సి.సి. క్యాడెట్లు పాల్గొన్నారు.

## ఉత్తమ యస్.సి.సి. వాలంటీర్ గా డి.శ్రావణి ఎంపిక




ఉత్తమ యస్.సి.సి. వాలంటీర్ గా డి.శ్రావణి ఎంపికయింది. కళాశాలలో ఫైనల్ బియస్సీ చదువుతున్న డి.శ్రావణి ఈ సంవత్సరం యోగివేమన విశ్వవిద్యాలయం ఎంపిక చేసిన ఉత్తమ యస్.సి.సి. వాలంటీర్లలో ఒకరిగా ఎంపిక అయ్యింది. యోగి వేమన విశ్వవిద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయం యస్.సి.సి. అధికారులు శ్రావణిని సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. పురుషోత్తమ్ గారు మరియు అధ్యాపక సిబ్బంది విద్యార్థిని అభినందించారు.







..

# సాహిత్య విభాగం



## ఇవ్వడంలో ఆనందం

యస్.సుబ్బ నరసింహులు
అధ్యాపకులు, రాజనీతి శాస్త్రం
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, రాజంపేట

నటి కాథరిన్ హెప్బర్న్, ఆమె మాటల్లోనే "ఒకసారి, నేను టీనేజర్‌గా ఉన్నప్పుడు, సర్కస్ టిక్కెట్లు కొనడానికి నేను మరియు నాన్న వరుసలో నిలబడి ఉన్నాము. చివరికి, మాకు మరియు టికెట్ కౌంటర్‌కు మధ్య ఒకే కుటుంబం ఉండేది. ఆ కుటుంబం నాపై శాశ్వత ముద్ర వేసింది.

వారు ఎనిమిది మంది పిల్లలు ఉన్నారు, అందరూ 12 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్నవారు. వారు బట్టలు ధరించిన తీరును బట్టి, వారి వద్ద ఎక్కువ డబ్బు లేదని తెలుస్తూంది. కానీ వారి బట్టలు చాలా శుభ్రంగా, ఉన్నాయి. పిల్లలు క్రమశిక్షణతో ప్రవర్తిస్తున్నారు. వారి తల్లిదండ్రుల వెనుక వరుసగా నిలబడి చేతులు పట్టుకున్నారు.

వారు విదూషకులు, జంతువులు మరియు ఆ రాత్రి వారు సర్కస్ లో చూసే అన్ని ఈవెంట్ ల గురించి చాలా ఉత్సాహంగా ఉన్నారు. వారి ఉత్సా హాన్ని బట్టి వారు ఇంతకు ముందు ఎప్పుడూ సర్కస్‌కు వెళ్లలేదని తెలుస్తూ ఉంది. ఇది వారి జీవితాలలో ఒక ముఖ్య జ్ఞాపకం అవుతుంది.

తండ్రి మరియు తల్లితో కలిసి చిన్న సమూహంలా గర్వంగా నిలబడ్డారు. ఆమె తన భర్త చేయి పట్టుకుని ఉండగా, “నువ్వు మెరిసే కవచంలో ఉన్న నా యుద్ధ వీరుడివి” అని చెప్పినట్లుగా అతని వైపు చూస్తోంది. తన కుటుంబం సంతోషంగా ఉండటం చూసి అతను నవ్వుతూ ఆనందిస్తున్నాడు.

టికెట్ కౌంటర్ లో ఉన్న మహిళ అతనిని ఎన్ని టిక్కెట్లు కావాలని అడిగింది.



కాథరిన్ హెప్బర్న్
అమెరికన్ నటి

అతను గర్వంగా “నాకు ఎనిమిది మంది పిల్లల టిక్కెట్లు మరియు రెండు పెద్దల టిక్కెట్లు కావాలి” అని బదులిచ్చాడు.

తర్వాత ఆమె మొత్తం టికెట్ల రేటును చెప్పింది.

భార్య తన భర్త చేతిని విడిచిపెట్టింది . ఆమె ఆత్మ న్యూనతా భావంతో తల వంచుకుంది. అతని ముఖంలో రంగులు మారాయి.

అతను దగ్గరగా వంగి “మీరు ఎంత చెప్పారు?” అని అడిగాడు.

టికెట్ ధరను మళ్ళీ చెప్పింది.

‘తన దగ్గర తగినంత డబ్బు లేదు. తన ఎనిమిది మంది పిల్లలను సర్కస్‌కు తీసుకెళ్లే స్థోమత తనకు లేదని అతను ఎలా చెప్పాలి?’

అక్కడ జరుగుతున్నది అంతా గమనించిన మా నాన్న తన జేబులోనుండి ఇరవై డాలర్ల నోటు తీసి నేలపై పడేశాడు.

మేము ఏ విధంగానూ ధనవంతులం కాదు. నాన్న వంగి ఇరవై డాలర్ల నోటును తీసుకుని, ఆ వ్యక్తి భుజంపై తట్టి పిలిచి, "సార్, ఇది మీ జేబులోంచి పడిపోయింది" అని అన్నాడు.

ఆ వ్యక్తికి ఏమి జరుగుతుందో అర్థమైంది. అతనికి దానం తీసుకోవడం ఇష్టం లేదు . కానీ అతను తన నిరాశాజనకమైన, దయనీయమైన మరియు ఇబ్బందికరమైన పరిస్థితిలో సహాయాన్ని కృతజ్ఞతగా అంగీకరించాడు.

అతను నా తండ్రి కళ్ళలోకి సూటిగా చూసి , నాన్న చేతులను తన రెండు చేతుల్లోకి తీసుకుని , నోటును గట్టిగా ఒడిసిపట్టి, వణుకుతున్న పెదవులతో మరియు అతని కళ్ళు చెమ్మగిల్లగా, "ధన్యవాదాలు సార్. ఇది నిజంగా నాకు , నా కుటుంబానికి చాలా ముఖ్యం" అని గద్గద స్వరంతో జవాబిచ్చాడు.

మేము సర్కస్ కు వెళ్ళడానికి డబ్బు లేకపోవడంతో నాన్నగారు నేను తిరిగి మా కారు దగ్గరకు వెళ్ళాము. నాన్నగారు అతనికి ఇచ్చిన ఇరవై డాలర్లు మేము మా సొంత టిక్కెట్ల కోసం ఉపయోగించుకోవాలని అనుకున్నది.

ఆ రాత్రి మేము సర్కస్ చూడకపోయినా , అంతకు మించిన చాలా గొప్ప ఆనందాన్ని అనుభవించాము. ఆ రోజు నేను ఇవ్వడం యొక్క నిజమైన విలువను తెలుసుకున్నాను. ఇచ్చేవాడు స్వీకరించేవాడి కంటే గొప్పవాడు. మీరు గొప్పగా జీవించడం కంటే గొప్పగా ఉండాలనుకుంటే ఇవ్వడం నేర్చుకోండి. మీరు ఏమి ఆశించారో దానితో సంబంధం లేదు, మీరు ఏమి ఇవ్వాలని ఆశించారో దాని లో మాత్రమే ప్రేమ ఉంది . ఇవ్వడంలో ఎల్లప్పుడూ ఆనందం ఉంటుంది. ఇవ్వడం ద్వారా ఎవరినైనా సంతోషపెట్టడం నేర్చుకోండి."

# ఆడపిల్లలను కాపాడుకుందాం

(అంతర్జాతీయ బాలికా దినోత్సవం-అక్టోబర్-11)

( కొంత మేర సోషల్ మీడియా సౌజన్యంతో)



యస్.డి.సల్మ

1st బి.ఎ.(ఎకనామిక్స్)

అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం అక్టోబరు 11న నిర్వహించ బడుతోంది. బాలికలపై జరుగుతున్న అత్యాచారాలను, అనర్థాలను నివారించి, వారి హక్కులను తెలియజేసేందుకు ఐక్యరాజ్యసమితి ఈ దినోత్సవాన్ని ప్రకటించింది. అమెరికన్ పౌరహక్కుల కార్యకర్త రూజ్ వెల్ట్ ఎలానార్ 192 దేశాలు సంతకం చేసిన మానవ హక్కుల ప్రకటనలో స్త్రీ, పురుష సమానత్వాన్ని ప్రతిబింబించేలా మ్యాన్ అన్న పదాన్ని పీపుల్ గా మార్చింది. మహిళల ఆత్మగౌరవం కాపాడటం కోసం పోరాటం చేసిన ఎలానార్ రూజ్‌వెల్ట్ పుట్టిన రోజైన అక్టోబరు11ను అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా ఐక్యరాజ్య సమితి గుర్తించింది.

2012, అక్టోబరు 11న తొలిసారిగా ఈ దినోత్సవం జరుపబడిం ది. ప్రపంచ వ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న లింగ అసమానతలు, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు , వైద్య సంరక్షణ , రక్షణ, హింస, బలవంతపు బాల్య వివాహం , వివక్షతపై అవగాహన పెంచడం ఈ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం . బాలికలు, యువతులు వారివారి రంగాలలో ప్రచారం , పరిశోధనలకు సంబంధించి సాధించిన అభివృద్ధిని ప్రతిబింబించేలా ఈ దినోత్సవ వేడుకలు జరుగుతాయి.

## అంతర్జాతీయ బాలికా దినోత్సవం నేపథ్యం

ప్రపంచవ్యాప్తంగా బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం అవగాహన కలిగిస్తుంది ప్రపంచ అభివృద్ధికి సంబంధించిన అనేక ప్రణాళికలలో బాలికలను చేర్చడంగానీ ., వారిని పరిగణించడంగానీ చేయడంలేదు, అలాగే వారి సమస్యలను కూడా పట్టించుకోవడంలేదు.




వాషింగ్టన్ లోని యునైటెడ్ స్టేట్స్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ 2014లో అందించిన వివరాల ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 62 మిలియన్లకు పైగా బాలికలకు విద్య అందడంలేదు. ప్రపంచవ్యాప్తంగా 5 నుండి 14 సంవత్సరాల వయస్సు గల బాలికలు , అదే వయస్సు గల అబ్బాయిల కంటే 160 మిలియన్ గంటలకుపైగా ఇంటి పనుల కోసం తమ సమయాన్ని కేటాయిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా, నలుగురు బాలికల్లో ఒకరికి 18 ఏళ్ళకంటే ముందుగానే వివాహం జరుగుతోంది . 2016, అక్టోబరు 11న, ఐక్యరాజ్యసమితి వుమెన్ గుడ్‌విల్ అంబాసిడర్ ఎమ్మా వాట్సన్, బలవంతపు బాల్య వివాహాలను అదుపు చేయాలని ప్రపంచ దేశాలను, కుటుంబాలను కోరింది.




బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియజేయడమేకాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగపడుతోంది.

బాలికలను విద్యావంతులను చేసి , బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయపడుతోంది

ప్రపంచవ్యాప్తంగా తన కార్యకలాపాలు నిర్వహించే ప్లాన్ ఇంటర్నేషనల్ అనే ఒక ప్రభుత్వేతర సంస్థ ప్రాజెక్టుగా ఈ అంతర్జాతీయ బాలికా దినోత్సవం ప్రారంభమైంది . ప్లాన్ ఇంటర్నేషనల్ రూపొందించిన **“Because I am a girl”** అనే క్యాంపెయిన్ నుండి అంతర్జాతీయ దినోత్సవ నిర్వహణ , వేడుకల ఆలోచన వచ్చింది . ఇది ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో బాలికలను సంరక్షించే ప్రాముఖ్యతపై అవగాహన పెంచుతుంది. కెనడాలోని ప్లాన్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు కెనడియన్ ఫెడరల్ ప్రభుత్వాన్ని సంప్రదించి మద్దతుదారుల కూటమిని కోరుతూ అంతర్జాతీయంగా అవగాహన పెంచుతూ , చివరికి ఐక్యరాజ్య సమితిని కూడా ఇందులో పాల్గొనాలని కోరింది . ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో కెనడా తన తీర్మానంతో అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని అధికారికంగా ప్రతిపాదించింది.

# INTERNATIONAL GIRL CHILD DAY

## (EMPOWERING EVERY GIRL TO DREAM, LEAD, AND SHAPE THE FUTURE OF HUMANITY)



Syes Salma

1st B.A. (Economics)

The International Girl Child Day is celebrated every year on 11th October. A Global Movement that Honours the rights, that every girl should learn to live with dignity, and strength. The day reminds the freedom to learn without fear.

Declared by the United Nations General Assembly in 2021, observance Seeks to the challenges faced by girls globally ranging from lack of education and gender based violence to child marriage and social discrimination. The day stands as a symbol of hope, progress, and the collective effort to achieve gender equality across the world.

### The origin of the day

The inspiration for the international day of the girl child came from plan international, a a non-governmental organization that launched the global campaign **"Because I am a girl"**. Recognizing the importance of this initiative, the united nations officially adopted the day in December 2011, with the first celebration held on October 11, 2012.

The aim was clear to provide a platform for girls to voice their issues and to encourage governments, Communities and individuals to create environments. Where girls can realize their full potential.

### Education: The Stoungest foundation

Education remains the most powerful tool to Empower girls around the world. millions of girls are still denied, schooling due to Poverty, Social norms, or early marriages. The observance of this day brings attention to the urgent need for equal educational opportunities for all.

When a girl is educated, the benefits extend to her family, Community, and nation. She gains confidence, health awareness, and economic independence, helping break the cycles of poverty and inequality educating girls leads to stronger Solicits and a more just world.

## Empowerment Beyond Classrooms

Empowerment of girls extends for beyond Education it includes giving them the right to make decisions about these lives, equal opportunities in work places, and freedom from violence and discrimination.

From fighting Gender stereotypes to becoming leader's in Science, Politics and sports, today's girl's are proving that given right the Support, they can transform the world. This day encourages Society's to nurture their Strength, amplify. Their voice's, and recognize their capability

## Themes and global Campaigns

The United Nations announces new theme focusing on the challenges and , the aspirations of girls past themes include.

“Digital Generation, our generation"

“My voice our equal future"

“Our time is now - our rights; Our future”

These theme's highlights the need for girls Participation in technology leadership, and innovation, governments and NGOs organize awareness campaigns, school programs, and social events to celebrates achievements and inspire more action for gender equality.

## India's Commitment to Empowering Girls

In India, this day is celebrated with programs and campaigns promoting girl's education and safety, initiatives like “BETI BACHAO-BETI PADHAO”. (Save the daughter, educate the daughter) have brought awareness to the importance of protecting the girl child.

Across the country girls we excelling in academics, sports, arts and science yet issues like child marriage, gender bias and lack of safety. Continue to challenge progress. The international Day of the girl child serves as a reminder that every girl deserves equal respect, rights, and recognition.

The international Day of girl child is more tomorrow as societies, communities, and individuals we must ensure that every girl has the freedom to learn dream and lead. let this day remind us that when a girl rises, the world rises with her.

Empowering girls today, means building a Stronger, more equal tomorrow, as soceities, communities and individuals.

*Let this day remind us that when a girl rises the world rises with her.*

*Let every girl be free to dream-because her dreams can change the world.*

# INTERNATIONAL DAY FOR DISASTER RISK REDUCTION (IDDRR)

## *OCTOBER-13*

**Theme : Building a Resilient future for all**



**S. Rajitha**

**1st BA(Economics)**

The International Day for Disaster Risk Reduction (IDDRR)Is observed every year on October 13 across the world. This day serves as a global remainder of the importance of minimizing disaster risks and building resilient communities that can withstandthe challenges of natural and human made hazards. Established by the United Nations General Assembly in 1989, the day recognizes the countless efforts of people and reorganizations working to prevent disasters and to reduce the suffering caused by them. Disasters – whether natural such as earthquakes floods, cyclones, draughts and wild fires or human inducted such as industrial accidents and environmental degradation can cause massive destruction to lives, property and the environment. The IDDRR provides a platform to raise awareness, share knowledge and inspire collective action toward creating safer and more sustainable societies. It emphasizes that prevent is better than cure, especially when it comes to savins human lives planet.

Every year the United Nations selects a specific themes that highlights a critical area os disaster risk reduction. These themes often focus on enhancing early warning systems, empowering local communities reducing exposure to hazards and strengthening climate resilience. Though global cooperation, nations are encourages

to align their disaster for management strategies with the framework for Disaster Risk Reduction (2015-2030) which aims to sustainability reduce global disaster loses in lives, livelihoods and assets.

The core massage of IDDRR is that disaster are not merely acts of nature. They are also the result of human decisions and actions. Poor urban planning, deforestation, unplanned industrialization, and neglect of safety measures often magnify the impact of disasters. Therefore, disaster risk reduction (DRR) is about making smart choices investing sustainable infrastructure, protecting eco systems, spreading awareness, and ensuring that people have access to accurate information before during and after disasters.

When communities stand together share information and act wisely they can protect lives livelihoods and the environment for generations to come.

## “అ”క్షరం….




**బలసాని నాగరాజ**

అధ్యాపకులు, తెలుగు విభాగం.


మాగిలి కాలం కావడంతో పెందలకాడే పొద్దు పోయింది. ఉన్న బొంతా, రగ్గులు కప్పుకుని అందరూ గువ్వల్లా ముడుచుకు పడుకుని ఉన్నారు. చిన్న గుడిసెలో నేలమీద పరిచిన తుంగ చాపపై బొంత పరుచుకుని పడుకుని ఉంది సుబ్బి తొమ్మిదేళ్ళ కొడుకు ఎంకన్ని పక్కలో వేసుకుని. పక్కనే కుక్కి మంచంపై నడుం వలచి ఉన్నాడు రాముడు. పగలంతా పశువులను మేపుతూ పొలాన తిరగడం వల్ల ఒళ్ళు నొప్పులకని నవటాకుడు (100 ml సారాయి) తీసుకున్నాడు. ఆ వాసన ఆ గుడిసెలో కొద్దిగా వ్యాపించి ఉంది. ఎంకడు, సుబ్బి ముక్కు పుటాలకు మెల్లగా ఆ వాసన తాకుతూ ఉంది. అది రోజూ వారికీ అలవాటే.

అంతా నిశ్శబ్ధంగా ఉంది. ముగ్గుర్లో ఎవరూ నిద్ర పోలేదు. అలాగని మాట్లాడుకోవడము లేదు. మెల్లగా ఎంకడు తల్లి సుబ్బి పై కాలు వేసి ముఖాన్ని ఆమె చెవి దగ్గరకు చేర్చి “నేను సెప్పింది అయ్యను అడిగినావా?” అన్నాడు ఆమెకు మాత్రమే వినబడేటట్టు.

“అడుగుతాలేరా. తీరిక దొరకలేదు” అంది తల్లి మెల్లగా.

“నాకు తెలుసు రోజు నువ్వు ఇట్టాగే సెబుతున్నావు. నువ్వు అడగవు పెట్టవు వద్దులే” అన్నాడు మెల్లగా ఆమెకు మాత్రమే వినబడేట్టు అలక చూపిస్తూ.

“సరే… ఇప్పుడే అడుగుతానుండు” అంటూ మెల్లగా గొంతు సవరించుకుంది. “ ఏమయ్యో నీకు ఒక మాట సెప్పాల”.

“ఆ.. ఏంటో సెప్పు” అన్నాడు రాముడు ముభావంగా.

ఎంకడు ఉత్కంఠతో ఉన్నాడు తండ్రి ఏమి అంటాడోనని.

“అదే… మన ఎంకడు బడికి పోతాడంట.

ఒక్కసారిగా పిడుగు పడ్డట్టు గయ్యిమన్నాడు రాముడు. “ఏం ..? ఇప్పుడు అయ్యగారు బడికి పోయి చిదగకుంటే. బర్రెల్ని ఎవరు కాస్తారంట. మా అయ్య సదివిండా… నేను సదివినాన…? బర్రెలు కాసుకుంటే గంజి తాగను శేరు గింజలు వస్తాయి. సదివితే ఏమ్ వస్తుందంటా..? బల్లేదు గిల్లేదు. గమ్మున పండుకోమను”.

తరువాత అక్కడ నిశ్శబ్ధమే రాజ్యమేలింది. ఎంకడు భయంతో కళ్ళు మూసుకుని తల్లిని గట్టిగా వాటేసుకున్నాడు. తరువాత ఎప్పుడు నిద్ర పోయాడో తెలియదు.

ఎంకడు తొమ్మిదేళ్ళ వయసు వాడయినా బర్రెలు కాయడంలో దిట్ట. ఏ బర్రె మనస్తత్వమేదో వాడికి బాగా తెలుసు. ఎంకడు మందను కాయడానికి వచ్చినప్పటి నుండి ఒక్క బర్రె మందను వదిలి పోడానికి అవకాశం



లేకుండా జాగ్రత్తగా కాస్తాడు. మందను వదిలి చేలల్లో పడే బర్రెలు యేవో వాడికి తెలుసు. వాటిని బాగా ఏపుగా గడ్డి పెరిగిన చోటుకు తోల్తాడు. కడుపు నిండా తిన్న బర్రెలు పొలాల జోలికి పోవు. అంతకు ముందు చేలల్లో పడి బర్రెల గల వాళ్ళూ, పొలం గలవాళ్ళూ ఇద్దరి దగ్గర చాలా సార్లు మాట పడ్డాడు. ఇప్పుడు ఆ భయం లేదు. అందుకే వాడు బడికి పోతే బర్రెలు కాయడం యెంత ఇబ్బందో రాముడికి తెలుసు.

సుబ్బి పంపిన సంగటి తిన్న ఇద్దరూ పొద్దు వాలుతూ ఉండడంతో కోతలు పూర్తి అయిన ఊరి పొలాలలో బర్రెల్ని తోలి నీడన ఉన్నారు. అప్పుడు కాయడానికి ఇద్దరు అవసరం లేదు. రాముడు ఎంకన్ని వదిలి పొయ్యిలోకి చిదుగులు యేరుకు రావడానికి వెళ్ళాడు. తరువాత బర్రెలన్ని ఇంటి దారి పట్టేవే కాబట్టి పంట పొలాలపై పడతాయన్న భయం లేదు. ఎంకడు మెల్లగా అటు వైపు అడుగులు వేశాడు. అది ఆ వూరి ప్రాథమిక పాఠశాల. సాయంత్రం కావడంతో పిల్లలు నేర్చుకున్నవి అయ్యవారికి అప్పజెపుతున్నారు. ఎంకడు గోడ మాటుగా ఉండి వాళ్ళు అప్పజెప్పే పాఠాలు శ్రద్ధగా వింటున్నాడు. మెల్లగా కిటికీ గుండా తొంగి చూశాడు.

"ఎవర్రా .. అదీ..?" అయ్యవారు కేకేశాడు.

అంతే భయంతో తుర్రుమన్నాడు ఎంకడు. ఇది అప్పుడప్పుడూ జరిగేదే. అయినా బడి అంటే ఎందుకో ఎంకడికి మమకారం. అవకాశం ఉన్నప్పుడంతా అలా దొంగ చాటుగా వెళ్లి వింటూ ఉంటాడు.

* * *

మళ్ళీ రోజు అదే తంతు. తన తండ్రి రాముడు వెళ్ళాక ఎంకడు బడి కిటికీ వెనుక దాగి వింటున్నాడు. నిన్నటి లాగే ఉపాధ్యాయుడు మళ్ళీ కేకేశాడు. మళ్ళీ పరిగెత్తాడు ఎంకడు. కానీ ఈ సారి ఎంకడి ఎత్తు సాగలేదు. వాడిని పట్టుకు రావడానికి ముందుగానే ఏర్పాటు చేసిన నలుగురు విద్యార్థులు ఎంకడి వెంట పడ్డారు. ఎంకడు పిక్క బలం కొద్దీ పరిగెత్తుతున్నాడు దొరికితే ఎక్కడ కొడతారేమోనని. వెంట బడిన పిల్లలు మాత్రం తక్కువ తిన్నారా. పట్టు వదలకుండా మొత్తానికి పట్టుకున్నారు.

"నన్ను వదలండి. మళ్ళీ ఇటేపు రాను. నన్ను వదిలి పెట్టండి" అని ఎక్కడ ఉపాధ్యాయుడు కొడతాడోనని భయంతో గింజుకుంటూ ఉన్నాడు.

నలుగురు విద్యార్థుల బలం ముందు వాడి బలం చాల లేదు. మొత్తానికి ఉపాధ్యాయుడి దగ్గరికి లాక్కొచ్చారు వారు విజయోత్సాహంతో.

"సారూ.... మళ్ళీ ఇటేపు రాను. నన్ను కొట్టొద్దు" అంటూ భయంతో వేడుకుంటున్నాడు ఎంకడు.

"నిన్ను ఏమి అననులే... భయ పడొద్దు". అన్నాడు ఉపాధ్యాయుడు.

ఆయన మాటలు వాడికి 'తనను కొట్టరు' అన్న నమ్మకాన్ని కలిగించాయి. గింజుకోవడం ఆపేశాడు. వాళ్ళు నలుగురూ  వాడిని వదిలి పెట్టి వాడి వెనకాల చేతులు కట్టుకుని నిలబడ్డారు.

ఎంకడూ చేతులు కట్టుకుని నిలబడ్డాడు.

అయ్యవారు వాడి వైపు ఒకసారి చూశాడు. చొక్కా పాతదే అయినా చక్కగా ఉతికి ఉంది. క్రింద పైనా రెండు గుండీలు మాత్రమే ఉన్నాయి. మధ్యలో రెండు పిన్నీసులు పెట్టి ఉన్నాయి. నిక్కరుకి నడుము దగ్గర ఒక పిన్నీసు పెట్టి ఉంది. అక్కడ పెట్టడానికి పిన్నీసు లేదేమో. వదిలేసి ఉంది. ఆముదం రాసి చక్కగా తల దువ్వి ఉంది. పిల్లవాడు చురుకైన కళ్ళతో ముచ్చటగా ఉన్నడు. పొద్దుట నుండి ఎండలో తిరగడం వల్ల ఒళ్ళు మాసి ఉంది.

"నీ పేరేంటి...?"

"ఎంకడు సారూ.."  మాట పొందికగా ఉంది. అక్షరాలు స్పష్టంగా పలుకుతూ ఉన్నాయి.  గొంతు కంచులా మోగుతూ ఉంది.

"ఓహో.... అలాగా... నిన్ను నేను వెంకటేశు అని పిలుస్తా. సరేనా."

"అట్టాగే సారూ..."

"సారూ కాదు. సార్ అని పిలవాలి."

అట్టాగే సార్"

వెంటనే గ్రహించి నందుకు అయ్యవారు వాడిని చూసి ముచ్చట పడ్డాడు. అయన అలా పలక          రించడం చూసి వాడికి ఆయనపై అభిమానం పెరిగింది. అయ్యవార్లు అంటేనే విద్యార్థుల్ని కొట్టేవాళ్ళు అన్న భ్రమ తొలగి పోయింది.



“ప్రతి రోజు నీ దిన చర్య ఏంటి..?”

“అంటే ..సార్...?

“నువ్వు రోజూ పొద్దున్న లేచినప్పటి నుండి రాత్రి నిద్దరపోయేదాక ఏమి చేస్తావు...?”

“పొద్దున్న పొద్దు పొడవక ముందే మాయమ్మ నన్ను నిద్దర లేపుతుంది. మొకం కడుక్కుంటా. మా అయ్యతో పాటు నాకు కూడా మాయమ్మ సద్దెన్నం కట్టిస్తుంది. మా అయ్యతో కలిసి అడివికి బర్రెలు తోలకపోతా. మద్దేనం ఇంటికి వచ్చి నేను తిని మా అయ్యకు సంగటి తీసుకపోతా. మా అయ్య తిన్నాక పొద్దు వాలుతుంది. బర్రెల్ని ఊరి కాళీ పొలాలకు మేతకు తోలతాము. ఆమాని ఎవరి ఇళ్ళకు వాళ్ళ బర్రెల్ని తోలి ఇంటికి పోతాము” అంటూ గుక్క తిప్పుకోకుండా తన దిన చర్య చెప్పాడు.

అక్షరాలు నేర్చుకోవాల్సిన వయసులో అడవిలో పశువులను మేపడానికి పోతున్నాడు. వాడి జీవితం చూసి అయ్యవారికి మనసుకు బాధేసింది.

“అది సరే నువ్వు ఇక్కడికి వచ్చి గోడ చాటున ఏమి చేస్తుంటావు....?”

“అదా సార్. ..... వీళ్ళందరూ మీకు అప్పజేప్పేవి వింటూ ఉంటాను. ఒక్కొక్క సారి నువ్వు చెప్పేది కూడా వింటాను.”

“పెద్ద వాళ్ళను ‘నువ్వు’ అనకూడదు. ‘మీరు’ అనాలి”.

“మీరు అని ఎక్కువ మంది ఉంటే కదా అనాల్సింది”

“మన కంటే పెద్ద వాల్లను, సార్లను, ఆఫీర్లను ఇలా అందరిని మీరు అనాలి”.

“సరే సార్”.

“సరే గాని కిటికీ చాటున ఉండి అన్నీ వింటుంటావు కదా. నీకు ఏమేమి వచ్చు”.

“నాకు ఒకటి...రెండ్లు, రెండొకట్ల రెండు... రెండు రెండ్ల నాలుగు... ఇంకా చానా వచ్చు.

నీకు వచ్చినవి చెప్పు”

ఎంకడు చెప్పడం మొదలుపెట్టాడు.

“ఒకటి.... రెండు....మూడు....” ఒంట్లు పూర్తిగా చెప్పాడు.

“శుక్లాంబరధరం విష్ణుం.....”

“వందేమాతరం... వందేమాతరం... సుజలాం...సుఫలాం....”

“మా తెలుగు తల్లికి  పూదండ....”

“సారే జహాసే అచ్చా....”

“దేశమును ప్రేమించుమన్నా....”

“జన గణ మన అధినాయక.....”  వరకు చెప్పి ముగించాడు.

“అంతే సార్.....” నాకు వచ్చేది.

“ఎక్కాలు ఎంతవరకు వచ్చు....”

“రెండొకట్ల రెండు.... రెండు రెండ్ల నాలుగు..... “ మొత్తం ఇరవై ఎక్కాలు చెప్పాడు గుక్క తిప్పుకోకుండా.

‘ఆహా... వీడు నిజమైన సరస్వతి పుత్రుడు. మట్టిలోమాణిక్యం.  వీడు బడికి దూరమయ్యాడా... బడి.... వీడిని దూరం చేసుకున్నదా..? యెంత చక్కగా చెబుతున్నాడు. రోజు బడికి వచ్చే పిల్లలే ఎక్కాలు చెప్పడానికి తడబడుతుంటారే. ఒక్క పూట బడికి రాకుండా ఇరవై ఎక్కాలు అప్పజెప్పాడే. వీడి ధారణ శక్తి అమోఘం. ఇలాంటి పిల్లలు బడికి దూరంగా ఉంటే సమాజం చాలా నష్టపోతుంది’. అని ఉపాధ్యాయుడు  మనసులో అనుకున్నాడు. వాడి మేధస్సుకి ఉపాధ్యాయుడు ఆశ్చర్యంతో వాడిని అలా చూస్తూ ఉండి పోయాడు.  ఆర్ద్రతతో గొంతు పూడుకు పోయింది.

“పలక మీద రాస్తావా..?” అడిగాడు ఉపాధ్యాయుడు.

“రాదు సార్. ఎప్పుడూ రాయలేదు”. అన్నాడు పిల్లవాడు.

‘అంతే కదా...! ఏనాడైనా పలక పట్టి ఉంటేగా! రాయడం రావడానికి. రాతి పలక పట్టాల్సిన చేతులు బర్రెల్ని తోలడానికి గులకరాళ్ళు పట్టుకున్నాయి. బలపం పట్టాల్సిన చెయ్యి ఈత మెల్లి పట్టుకుంది. యెంత దారుణం’. అనుకున్నాడు ఉపాధ్యాయుడు మనసులో.

“సరేగాని చదువుకోడానికి బడికి వాస్తవా..?” ఉపాధ్యాయుడు.

“మా అయ్య వద్దన్నాడు సార్. నాకేమో బడికి రావాడం బాగా ఇష్టం. అ, ఆ లు రాయాలని, ఎక్కాలు చెప్పాలని బాగా యిష్టం. మా అమ్మ చేత కూడా చెప్పించాను. గట్టిగా కసురుకున్నాడు. నాకు భయం వేసింది. అందుకే బర్రెలు కాయడానికే పోతున్నా”. అన్నాడు వాడు.

“మీ అయ్యకు నేను చెబుతాలే. వస్తావా....?”

“ఓ.... కచ్చితంగా వస్తా...”

“సరే.... నువ్వు బడికి వచ్చి చదువుకుని ఏమి అవుతావు.”

“నేనా..... పెద్ద కలెక్టరు            నవుతా...”

“తరువాత”

“నాకు ఉద్యోగం రాగానే ... మా అయ్యను బర్రెలు కాయడం మానిపిస్తా.  మా అమ్మకు మంచి కోకలు కొనిస్తా...., మా అయ్యకు ప్యాంటు, ఫుల్లు చొక్కా కొనిస్తా.... బాగా డబ్బులు సంపాదించి కారు కొని మా అమ్మ, అయ్యను ఊరంతా తిప్పుతా”  అన్నాడు ఉత్సాహంగా పిల్లవాడు.

వాడి ఆలోచనలకు ఉపాధ్యాయుడికి ముచ్చటేసింది.

ఆ బడి వెనకే కట్టెల మోపు నెత్తిమీద పెట్టుకుని నిలబడిపోయిన పిల్లవాడి తండ్రి రాముడు ఈ సంభాషణ అంతా వింటున్నాడు. కళ్ళలో నీళ్ళు ధారాపాతంగా కారిపోతున్నాయి. గుండె బరువెక్కింది”. కాళ్ళు ఇంటి వైపు కదిలాయి.

* * *

రాత్రి పొద్దు పోయింది. రాముడు ఎక్కడికి పోయాడో తెలియదు గాని గుడ్డ సంచిలో ఏదో పెట్టుకుని వచ్చి ట్రంకుపెట్టెలో పెట్టాడు. అన్నం తిన్నాక మౌనంగా మంచంపైన పడుకున్నాడు. సుబ్బికి ఏమీ అర్థం కావడం లేదు. ఆ పెట్టెలో ఏమి పెట్టాడో తెలియదు. మాకు గుడ్డలు తెస్తే ముందుగానే ఒకమాట చెప్పేవాడు. కానీ అందులో ఏముందో తెలియదు. ఇంట్లో రోజు లాగా సారా వాసన రావడం లేదు. అతను నిద్ర పోయాక దగ్గరగా వెళ్లి మూతి వాసన చూసింది. ఈ రోజు తాగలేదు. సుబ్బికి ఏమీ అర్థంగాక పోయి పడుకుని నిద్ర పోయింది.

తెల్లారింది. సుబ్బి ఎంకన్ని నిద్ర లేపింది. అంతకుముందుగానే రాముడు నిద్ర లేచి ఉన్నాడు.

"ఎంకడికి ఏన్నీల్లు పెట్టి తలంటు పొయ్యి" అన్నాడు. రాముడు.

'ఎందుకు?' అన్నట్టు చూసింది సుబ్బి.

"బయటికి పోవాల" అన్నాడు.

"మరి బర్రెల కాడికి" అని అడిగింది సుబ్బి. ఈ రోజు ఏరే వోళ్ళని పెట్టాన్లె" అన్నాడు.

సుబ్బి ఎంకడికి వేన్నీళ్ళతో తలారా స్నానం చేయించింది. చక్కగా ఉతికిన చొక్కా, చెడ్డి వేసింది. తలకు చమురు రాసి చక్కగా పాపిట తీసింది. 'అబ్బ యెంత ముద్దొస్తున్నాడో నా బిడ్డ' అని మనసులో అనుకుంటూ రెండు చేతులతో దిష్టి తీసి మొటికలు విరిచింది. రాముడు మొహం కడిగినాక ఇద్దరికీ చద్దెన్నం పెట్టింది. తరువాత రాముడు భుజం పై తువ్వాలు గుడ్డ వేసుకున్నాడు. వెళ్లి పెట్టె తెరిచాడు. సుబ్బికి రాత్రి నుండి ఒకటే అనుమానం ఆ పెట్టెలో ఏమి పెట్టాడో అని. ఉత్సుకతతో చూస్తూ ఉండిపోయింది. పెట్టెలో నుండి సంచి తీశాడు. అందులో నుండి పలక, బలపాల కట్ట బయటికి తీశాడు. సుబ్బికి గాని ఎంకడికి గాని ఏమీ అర్థం కావడం లేదు. అలా చూస్తూ ఉండిపోయారు.

"ఎంకన్ని బళ్ళో చేరుస్తుండా. ఇంక వాడు బర్రెల కాడికి రాడు. ఈ రోజు నుండి బడికి పోతాడు". అన్నాడు.

ఎంకడికి ఏమి జరుగుతుందో అర్థం కావడంలేదు. లోపల మాత్రం అమితానందంతో ఉన్నాడు. సుబ్బి పరిస్థితి కూడా అలాగే ఉంది. పలక ఎంకడి చేతికి ఇచ్చాడు. వాడి చెయ్యి పట్టుకుని బడి వైపు బయలుదేరాడు. ఇద్దరూ అలా పోతూ ఉంటే మసకగా కనిపిస్తూ ఉన్నారు ఆనంద బాష్పాలు చూపుకు అడ్డు పడ్డాయేమో.